A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 187 శుక్రవారం 09 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వెల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి

నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# టిడిపి ని గురిచూసి కొట్టబోతున్న సీఎం జగన్..!




ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 08:

ఎస్ టీడీపీ ఆయువుపట్టుపై జగన్ గురి చూసి కొట్టేశారు.. చాలా బలంగా కొడుతున్నారు. 2019 ఎన్నికల్లో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రకరకాల సోషల్ ఇంజనీరింగ్ ప్రయత్నాలతో అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పుడు జరిగే ఎన్నికల్లో సంక్షేమంతో పాటు భయంకరమైన సామాజిక ఈక్వేషన్లతో ఎన్నికల రణరంగంలోకి దిగుతున్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో వైసీపీ ఆవిర్భావం నుంచి మంచి బలం ఉంది. గుంటూరు నుంచి శ్రీకాకుళం వరకు టీడీపీకి పట్టుంది. 2014లో టీడీపీ గెలిచినప్పుడు కూడా గుంటూరు నుంచి ఆ పార్టీ శ్రీకాకుళం వరకు ఎక్కువ సీట్లు గెలిచి అధికారంలోకి వచ్చింది. ఈ ప్రాంతంలో బలంగా ఉన్న బీసీలు ముందు నుంచి టీడీపీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఈ సారి టీడీపీ బీసీ ఆయువుపట్టు మీద దెబ్బకొట్టేలా జగన్ ప్లానింగ్ ఉంది. శ్రీకాకుళం పార్లమెంటు సీటుతో స్టార్ట్ చేసి కోస్తా జిల్లాల్లో ఒకటి రెండు సీట్లు మినహా అన్ని పార్లమెంటు సీట్లు బీసీలకే ఇచ్చేశారు. శ్రీకాకుళంలో పేరాడ తిలక్ ( కాళింగ), విజయనగరంలో మజ్జి శ్రీనివాసరావు ( తూర్పుకాపు), విశాఖలో బొత్స ఝాన్సీ ( తూర్పు కాపు), రాజమండ్రి, నరసాపురం సీట్లు బీసీల్లో బలమైన శెట్టిబలిజ వర్గానికి చెందిన గూడూరి శ్రీనివాస్, గూడూరి ఉమాబాలకు ఇచ్చారు. ఏలూరు నుంచి యాదవ వర్గానికి చెందిన కారుమూరి సునీల్‌కు సీటు ఇచ్చారు. నరసారావుపేట సీటును కూడా యాదవ వర్గానికే చెందిన మాజీ మంత్రి అనిల్ కుమార్‌కు ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి చూస్తే రిజర్వ్‌డ్ పార్లమెంటు సీట్లను వదిలేస్తే కాకినాడలో కాపు వర్గానికి చెందిన చలమలశెట్టి సునీల్, అవనిగడ్డలో కాపు కోటాలో సింహాద్రి రమేష్, విజయవాడలో కమ్మ వర్గం నుంచి కేశినేని నాని మినహా మిగిలిన అందరూ బీసీ ఎంపీ క్యాండెట్లే. కేశినేని నాని పార్టీలోకి రావడంతో అక్కడ ఆయనకు సీటు దక్కిందే తప్పా కేశినేని టీడీపీలోనే ఉండి ఉంటే ఆ సీటును కూడా బీసీల్లో మరో వర్గం అయిన గౌడ వర్గానికి ఇవ్వాలని జగన్ ఫిక్స్ అయిపోయారు. ఇక అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురం రెండు సీట్లతో పాటు కర్నూలు జిల్లాలో కర్నూలు బీసీ, నంద్యాల మైనార్టీలకు ఇవ్వనున్నారు. ఇక గుంటూరు పార్లమెంటు సీటును కూడా కాపు వర్గానికే చెందిన ఉమ్మారెడ్డి వెంకటరమణకు ఇచ్చారు. ఓవరాల్‌గా చూస్తే కోస్తా జిల్లాల్లో టీడీపీకి ఆయువు పట్టుగా ఉండే బీసీలను చీల్చడం లేదా బీసీలను మెజార్టీ తన వైపునకు తిప్పుకునేలా జగన్ వేసిన సోషల్ ఇంజనీరింగ్ ఎత్తుగడ మామూలుగా లేదు. జగన్ దెబ్బకు ఇప్పుడు చంద్రబాబు కూడా సంప్రదాయంగా తన వర్గానికి కేటాయిస్తోన్న కొన్ని పార్లమెంటు సీట్లను ఇప్పుడు బీసీలకు ఇస్తోన్న పరిస్థితి. ఈ బీసీ మంత్రం వర్కవుట్ అయితే మరోసారి జగన్ సీఎం కుర్చీలో కూర్చోవడం పక్కా..!



# కోడి కత్తి కేసులో శ్రీనివాస్ కు బెయిల్.

ఆంధ్రప్రగతి అమరావతి ఫిబ్రవరి 08:

గత ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రి జగన్ పై కోడికత్తితో దాడి చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీనివాస్‌కు బెయిల్ గురువారం లభించింది. శ్రీనివాస్‌కు హైకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. శ్రీనివాస్ పెట్టుకున్న బెయిల్ పిటిషన్ పై ఈరోజు విచా రణ జరిపిన హైకోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. శ్రీను బెయిల్ పిటిషన్ ను విచారించిన కోర్టు జనవరి 24న తీర్పును రిజర్వ్ లో పెట్టి, ఈరోజు తీర్పును వెలువరించింది. గత ఐదేళ్లుగా శ్రీను జైల్లోనే మగ్గిపోతున్న సంగతి తెలిసిందే. గత ఐదేళ్ల కాలంలో సాక్షం చెప్పేందుకు సీఎం జగన్ ఒక్క రోజు కూడా కోర్టుకు హాజరుకాకపోవడం గమనార్హం. మరోవైపు శ్రీనుకు హైకోర్టు పలు షరతులు విధించింది. కేసు గురించి మీడియాతో మాట్లాడకూడదని ఆదేశించింది. వారానికి ఒక రోజు ట్రయల్ కోర్టు ముందు హాజరు కావాలని తెలిపింది.

# రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి "రెడీ" అవుతున్న టిడిపి..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 08 :

తెలుగుదేశం పార్టీ రాజ్యసభ ఎన్నికలకు రెడీ అవుతుంది. నోటిఫికేషన్ కూడా విడుదలయింది. ముగ్గురు అభ్యర్థులను సీఎం జగన్ ప్రకటించారు. సంఖ్యాబలం ప్రకారం మూడు వైసీపీ ఖాతాలోనే పడాలి. కానీ ప్రస్తుత రాజకీయాలు మారిపోవడంతో అన్ని రకాలుగా ఆలోచించి చంద్రబాబు అభ్యర్థిని నిర్ణయించారని చెబుతున్నారు. అయితే అధికారికంగా ఇంకా పేరును వెల్లడించకపోయినప్పటికీ అనధికారికంగా రాజ్యసభ అభ్యర్థికి ఎవరో తెలుగుదేశం పార్టీ నేతలు ఆఫ్ ది రికార్డు చెబుతున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల తరహాలోనే రాజ్యసభ స్థానాన్ని కూడా గెలవడం ఖాయమని టీడీపీ వర్గాలు నమ్మకంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల అయింది. రాజ్యసభ ఎన్నికలు మూడింటికి జరిగితే ఎమ్మెల్యేల బలాబలాలను పరిశీలిస్తే మూడు వైసీపీకే దక్కాల్సి ఉంటుంది. కానీ ఏదైనా జరగొచ్చు. ఎమ్మెల్సీ ఎన్నికల మాదరిగా క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశముంది. 151 మంది సభ్యులున్న వైసీపీకి ఈ మూడు గెలవడం సాధారణ పరిస్థితుల్లో అయితే నల్లేరు మీద నడకే. అయితే అభ్యర్థులను ప్రకటించడం, నియోజకవర్గాల్లో మార్పులు, చేర్పులు చేయడంతో అనేక మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారు. ముగ్గురు ఎంపీలు, నలుగురు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామాలు చేశారు. అలాంటి పరిస్థితుల్లో మిగిలిన అసంతృప్త ఎమ్మెల్యేలు ఓట్లు ఎటు వేస్తారో చెప్పలేని పరిస్థితి.

తమకు టిక్కెట్ ఇవ్వని కారణంగా ఆ కోపాన్ని ఇలా తీర్చుకునే అవకాశం కూడా ఉంది. అందుకే చంద్రబాబు ఒక స్థానంలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. అయితే వైసీపీ మార్పులు, చేర్పులు చేపట్టిన నియోజకవర్గాలతో పాటు, టిక్కెట్ దక్కని ఎమ్మెల్యేలలో ఎక్కువ మంది ఎస్సీ, బీసీ వర్గానికి చెందిన వారే ఉన్నారంటున్నారు చంద్రబాబు. అందుకే ఈసారి కూడా పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్యను బరిలోకి దించాలని, సామాజికవర్గం పరంగా కూడా ఆయనకు మద్దతు లభించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ కార్డు పనిచేసినట్లే.. ఇప్పుడు ఎస్సీ కార్డుతో కొట్టాలని చంద్రబాబు రెడీ అయిపోయారంటున్నారు.

గతంలో రాజ్యసభకు కూడా పోటీ చేసి వర్ల రామయ్య ఓటమి




పాలయ్యారు. ఈసారి ఆయననే బరిలోకి దింపి ఎన్నికల సమయంలో వైసీపీపై అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యేలను ఓటర్లను ఆకట్టుకోవాలన్న ఆలోచనతో చంద్రబాబు ఉన్నారని తెలిసింది. అంతా గుట్టుగా ఎన్నికల ప్రక్రియను చంద్రబాబు పూర్తి చేస్తున్నరు ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో.. పంచుమర్తి అనురాధాను కూడా చాలా సైలెంట్ గా గెలిపించుకోవడంతో.. ఈ సారి కూడా చంద్రబాబు మ్యాజిక్ చేస్తారని టీడీపీ నేతలు గట్టి నమ్మకంతో ఉన్నారు.

## జగన్ సర్కారు అరాచక పాలనపై లోకేష్

# "శంఖారావం".



### -11నుంచి ఉత్తరాంధ్రలో యువనేత పర్యటన - రోజుకు 3నియోజకవర్గాల్లో కేడర్ తో సమావేశాలు.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 08:

జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర స్ఫూర్తితో యువనేత లోకేష్ ఈనెల 11వతేదీనుంచి "శంఖారావం" పేరుతో మరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్ ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి యువనేత పర్యటన సాగనుంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజూ 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుంది. 11రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ యాత్ర సాగనుంది. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగట్టడం, అదే సమయంలో వివిధవర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేయడం, రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం యువనేత లోకేష్ ఆయా నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లి కేడర్ తో సమావేశమవుతారు. 58నెలలుగా ఉత్తరాంధ్రలో జగన్ అండ్ కో చేసిన విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారు.

శంఖారావం యాత్ర సందర్భంగా వైసిపి పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైన కార్యకర్తలు, వివిధవర్గాల ప్రజలకు యువనేత లోకేష్ భరోసా కల్పిస్తారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, మహిళలపై మారణహోమం సృష్టించారు. వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 80మంది టిడిపి కార్యకర్తలకు హత్యలకు గురయ్యారు. వీరితోపాటు 188మంది దళితులు, 63మంది ఎస్టీలు, 40మంది బిసిలు, 23మంది మైనారిటీలను జగన్ ప్రభుత్వం పొట్టనబెట్టుకుంది. తెలుగుదేశం పార్టీ కేడర్ పై 2లక్షలు, బిసిలపై 26వేలు, ఎస్సీలపై 11వేల భౌతిక దాడులు జరిగాయి. జగన్ అరాచకపాలనలో రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి. అంటే రోజుకు సగటున 50, గంటకు రెండు నేరాలు నమోదైనట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బి) గణాంకాలు చెబుతున్నాయి. మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే ఏపీ నెంబర్ 1 గా నిలిచింది. ఇక జగన్ అసమర్థ పాలన కారణంగా 4వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కరోనా సమయంలో వైద్యసదుపాయాలు అందుబాటులో లేనికారణంగా 50వేలమంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిశాయి. ధనదాహంతో జగన్ ప్రవేశపెట్టిన జె-బ్రాండ్ల మద్యం తాగి 30వేలమంది మృత్యువాతపడ్డారు. ఇవన్నీ జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వ హత్యలే.

గత ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు, పట్టణాలను ఏకం చేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చింది. అధికారపార్టీ పెద్దల అవినీతి, దౌర్జనాలను ఎండగడుతూ 226రోజులపాటు 3132 కి.మీ.లు కొనసాగిన యువగళం... అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. జగన్ పాలనలో బాధితులు మారిన అన్నివర్గాల ప్రజలకు నేనున్నాని భరోసా ఇస్తూ రాయలసీమ, కోస్తాంధ్రలో 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2197 గ్రామాల మీదుగా యువగళం పాదయాత్ర జైత్రయాత్రలా సాగింది. ఈ యాత్ర ద్వారా సుమారు కోటిమంది ప్రజలను యువనేత లోకేష్ నేరుగా కలుసుకొని వారి కష్టాలు తెలుసుకున్నారు. ఉత్తరాంధ్రలో కూడా యువగళం పాదయాత్ర కొనసాగాల్సి ఉన్నప్పటికీ అధికారపార్టీ కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో 79రోజులపాటు యాత్రకు విరామం ప్రకటించాల్సి వచ్చింది. ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో విశాఖపట్నం పరిధిలోని అగనంపూడి వద్ద డిసెంబర్ 18వతేదీన యువనేత లోకేష్ యువగళం పాదయాత్రను అనివార్యంగా ముగించారు. యువగళం ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలిపల్లి వద్ద నవశకం పేరుతో నిర్వహించిన బహిరంగసభ ఈ దశాబ్దంలో అతిపెద్ద సభగా చరిత్ర సృష్టించింది. తొలుత నిర్ణయించిన ప్రకారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువగళం పాదయాత్ర కొనసాగకపోవడంతో... ఆ ప్రాంతప్రజలు, కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు శంఖారావం పేరుతో నియోజకవర్గాల వారీగా పర్యటనలు చేపడుతున్నారు. శంఖారావం మొదటి మూడు రోజుల షెడ్యూల్: 11-2-24 న ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి 12-2-24 న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆముదాలవలస, 13-2-24 న పాతపట్నం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరగనుంది.

# శ్రీ గౌరీ కేదార్నాథ్ దేవాలయానికి లక్ష 116 రూ” విరాళంగా ఇచ్చిన నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు.

**-మనిషి ప్రశాంత జీవితాలకు ప్రతిరూపాలు దేవాలయాలు.**


**-దేవాలయాల అభివృద్ధికి లక్షల్లో విరాళాలు.**

**-ప్రజలందరిలో దేవుడి కృప కలగాలి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 07:

సమాజంలో కష్టాల్లో వున్న అందరూ ప్రశాంతత జీవితాలకు దేవాలయాలు ప్రతిరూపంగా నిలుస్తాయని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు అభిప్రాయపడ్డారు.నంద్యాల మండలం రైతునగర్లో నిర్మాణం చేపడుతున్న శ్రీ గౌరీ కేదార్నాథ్ దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా లక్ష 116 రూపాయలు నగదును విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా నంద్యాల అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అభిరుచి మధు మాట్లాడుతూ.. హిమాలయ పర్వతాల్లో వున్న కేదార్నాథ్ గుడిని సందర్శించాలంటే ఖర్చుతో కూడుకున్న పని అన్నారు. శివయ్య అనుగ్రహం ఉన్నవారికి జీవితంలో తిరిగే ఉండదని పెద్దలు చెప్పిన మాటలు అక్షరసత్యాలుగా నిలుస్తాయి.రైతునగర్లో గుడి నిర్మాణం చేస్తున్నారని తెలుసుకొని తన వంతు సహాయం అందించానని తెలిపారు.సమాజంలో ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని అన్నారు.మనిషి ప్రశాంత జీవితానికి దేవాలయాలు ప్రతిరూపాలుగా నిలుస్తాయని అన్నారు.ప్రజలకు ఎన్ని కష్టాలు వున్నా దేవాలయంలో ఉన్న దేవుడిని సందర్శిస్తే ఎంతో ప్రశాంతంగా వుంటుందని అన్నారు.దేవుడి చల్లని చూపు,నంద్యాల ప్రజల ఆశీర్వాదాల తో వ్యాపారంలో అభివృద్ధి చెంది ఇంతవాడిని అయ్యానని అన్నారు.నంద్యాల ప్రజలకు,దేవుడికి ఏమిచేసినా రుణం తీర్చుకోలేనిది పేర్కొన్నారు.దైవంలా ,లక్ష్మీ దేవి లా పూజించే గో మాతలు ఇబ్బందులు పడకుండా గోశాల కు లక్షరూపాయలు, టెక్కే సమీపంలోని భరత మాత ఆలయం కు లక్ష రూపాయలు విరాళం అందించారు.20 ఏళ్ల క్రితం సామాన్య వ్యక్తి గుండాల మధుసూధన్ రావు( అభిరుచి మదు). వ్యాపార నిమిత్తం నంద్యాలలో స్థిరపడ్డారు.నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చిన్న హోటల్ స్థాపించారు.హోటల్ కు రుచులకు తగ్గట్టు పేరు వుండాలని అభిరుచి హోటల్ గా నామకరణం చేశారు. టిఫిన్ రుచిగా వుండడంతో హోటల్ రోజు,రోజుకు అభివృద్ధి చెందింది.అధిక సంఖ్యలో రోగుల బందువులు రావడం,చాలి, చాలని డబ్బులతో వస్తున్న వారిని చూసి చలించిపోయారు.ఇచ్చిన డబ్బుతో వారికి ఎదీ కావాలన్నా ఇచ్చి పంపించారు.మనసు చలించింది డబ్బు సంపాదించాలి తన కోసం కాదు ,పేదలకు సహాయం చేయాలని అనుకున్నారు.కుటుంబ పరంగా పొలాలు,అభిరుచి హోటల్ ఆయన సేవకు అండగా నిలిచి ధైర్యన్ని నింపాయి.ధైర్యం వెనుతిరిగి చూడకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడుగుపెట్టి సక్సెస్ అయ్యారు.రాష్ట్రంలో పలు చోట్ల విద్యాలయాలు,కళాశాలలు స్థాపించారు.డబ్బు ఎంత సంపాదించినా ధైర్యన్ని ఇచ్చిన హోటల్ ను నేటికీ ఆ అనుబంధాన్ని విడిచిపెట్టలేదు.చివరకు ఇంటి పేరుగా అభిరుచి మదు గా మారిపోయింది.నేటికీ మధుసూధన్ రావు అంటే ఎవరూ గుర్తుపట్టరు.అభిరుచి మదు అంటేనే గుర్తుపట్టి స్థితి హోటల్ కల్పించింది.వ్యాపారపరంగా సమాజంలో మంచి పేరు రావడంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఊహించని విధంగా నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ స్థాయికి ఎదిగారు.పేదల కోసం మనసున్న మారాజులా సేవలు కొనసాగిస్తున్న ఆయనకు మనము ఏమీ ఇవ్వాల్సిన పనిలేదు ఆశీర్వాదాలు వద్దు,మంచి మనసుతో మీ అమూల్యమైన ఓటును ఒక్కసారి వేద్దాం ఎందరికో ఇన్నేళ్ళు వేశాం ఒకసారి ఆలోచిద్దాం.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు




# 11న రక్తదాన కార్యక్రమ నిర్వాహకులకు ఆయుష్ యోగ కేంద్రంలో సన్మానం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:

ఆయుష్ యోగ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించే స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష, కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుఆయుష్ యోగ కేంద్ర నిర్వాహకులు ఆనంద్ గురూజి తెలిపారు. ఈ నెల 11వ తేదీ ఆదివారం మున్సిపల్ పార్కులో ఉన్న ఆయుష్ యోగ కేంద్రంలో సన్మాన కార్యక్రమం తో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ గెలివి సహదేవుడు,డాక్టర్ చిత్తులూరి మధుసూదన్ రావులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ గురూజీ మాట్లాడుతూ అదే రోజు శాంతిరాం హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసిన దాతలకు సమాజం నుండి తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు పొందేలా వారికి ప్రోత్సాహకాలను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ వివరాలను ఆదివారం రోజు జరిగే కార్యక్రమంలో వివరిస్తామని ఆయన తెలిపారు.

# ఏపీపీఎస్సీ మెంబర్గా బాధ్యతలు స్వీకరించిన సిద్ధం శివరాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 8



ఏపీపీఎస్సీ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సిద్ధం శివరాం ఈ సందర్భంగా వారికి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేసిన నంద్యాల బలిజ సంఘీయులు, ఆత్మీయులు మరియు అభిమానులు.ఈ సందర్భంగా సిద్ధం శివరాం మాట్లాడుతూ పార్టీకి తన సేవలను గుర్తించి తనకీ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, ముఖ్యంగా తన రాజకీయ ఎదుగుదలకు సహకరించిన మాజీ మంత్రివర్యులు శిల్పా మోహన్ రెడ్డికి , నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి కి ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైఎస్ఆర్ నగర్ లో దూకుడు పెంచిన 38 వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.

-“బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమాన్ని ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న తాటికొండ బుగ్గ రాముడు.







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్ ఎండి ఫరుక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్, సూచనల మేరకు 38 వార్డు వైయస్సార్ నగర్ లో “బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమాన్ని డోర్ టు డోర్ క్యాంపెన్ నిర్వహించిన 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు, అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ...వార్డు లో డ్రైనేజ్ వ్యవస్థ కాని రోడ్లు కానీ చిన్న భిన్నమయ్యాయని అభివృద్ధి కనుచూపు మెరలో కూడా కనపడట్లేదని వార్డు ప్రజలు వాపోతున్నారని వైఎస్ఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, ఇంటింటికి తిరిగి భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డ కు నెలకు 1500 రూపాయలు, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి 15,000, ప్రతి రైతుకు ఏడాదికి, 20వేల రూపాయలు, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి, ఇంటింటికి తాగునీటి కులాయి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించా రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీ వర్గాలపై దాడులు ఎక్కువయ్యాయని, టిడిపి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల్లో చెప్పిన విధంగా రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకొనివస్తారని కావున ప్రతి ఒక్కరూ బాగా కష్టపడి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, పార్టీలను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నగర్ తెలుగుదేశం నాయకులు తాటికొండ మహేష్, శివ, ఇమామ్ ,హుస్సేన్ బాషా, సుబ్బరాయుడు, శివకుమార్,మహేష్, విజయ్ కుమార్ ,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎద్దుల పందాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:

నంద్యాల పట్టణంలోని నూనెపల్లె నందు శ్రీ హజరత్ సయ్యద్ హుస్సేన్ షా హుస్సేనాలమ్మ పీర్ల జాతర సంధర్భంగా హుశేనాలం కమిటీ వారి ఆహ్వానం మేరకు విచ్చేసి పూజ కార్యక్రమంలో పాల్గొని మంచాల బ్రదర్స్ ఏర్పాటు చేసినటువంటి ఎద్దుల పందెం పోటీలను ప్రారంభించిన నంద్యాల నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఈ కార్యక్రమంలో 23 వార్డ్ టీడీపీ ఇంఛార్జి చందు, మంచాల జయ భారత్ రెడ్డి, రాంపల్లె రామిరెడ్డి, రామయ్య, కౌన్సిలర్ మహబూబ్ వలి, అవినాష్ రెడ్డి, భోగేశ్వర రెడ్డి, తిమ్మారెడ్డి, తోట చిన్న వెంకటసుబ్బయ్య, తోట కిట్టు, తోట సుబ్రహ్మణ్యం, నామాల వెంకటసుబ్బయ్య, ఆర్టీసీ తిమ్మయ్య, తోట పార్థసారథి, ఉజ్మ, తోట భూపాల్,బాల తిమ్మయ్య, జయప్రకాష్, బాల ఉసేని, మధుకృష్ణ, మధు, ప్లంబర్ మురళి, ప్రసాదు, రామకృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి.

**-అరెస్టు అయిన వారిని వెంటనే విడుదల చేయాలి - సీఐటీయూ**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అరెస్టు చేసిన ఆశ వర్కర్లను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. ముద్దులు, కే ఎం డి గౌస్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు వీ. బాల వెంకట్ లింగం లు డిమాండ్ చేశారు.ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వంతో గత నాలుగున్నర సంవత్సరాలుగా అనేక పోరాటాల రాయబారాలు వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని గురువారం చలో విజయవాడకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.అందులో భాగంగా ఆశా వర్కర్లను అన్ని జిల్లాల్లో అన్ని గ్రామాల్లో అన్ని మండలాల్లో ఎక్కడికక్కడ అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి తగదని అక్రమ అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించటం ఈ ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనం అని అన్నారు.ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న జంక్షన్ లో గురువారం రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ఆశలకు వేతనాలు వెంటనే పెంచాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఈ సమస్యలు పరిష్కరించకుండా ఈ ప్రభుత్వం ముందుగా వ్యవహరించడం కరెక్ట్ కాదని ప్రభుత్వం చర్చలకు పిలిచి బయటకు రాగానే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని అరెస్టు చేయటం ఎక్కడి వాళ్లను అక్కడ అరెస్టు చేయటం దూర ప్రాంతాలకు తరలించడం ఇది తగదని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మాధవి ,షమిము, వరాలమ్మ, మంగమ్మ సులోచన, సుజాతా తో పాటు జిల్లా వ్యాప్తంగా అరెస్టు అయిన ఆశ వర్కర్లు వందమంది పాల్గొన్నారు.

# వంగవీటి కుటుంబాన్ని పరామర్శించిన బొమ్మిడి నాయకర్

నరసాపురం

పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా సతీమణి రత్నకుమారి అనారోగ్యంతో ఉన్న కారణంగా వారిని మరియు వారి కుమారుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ ని వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు

# కాంట్రాక్టర్ ఇష్టానుసారం,గుడ్ల సరఫరా..!

-అంగన్వాడి కేంద్రాలకు సరఫరా కాని గుడ్లు. -విద్యార్థులకు అందనిపౌష్టిక ఆహారం.
-పప్పు చారుతో సరిపెట్టుకుంటున్న విద్యార్థులు.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఫిబ్రవరి 08:
ప్రభుత్వము చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పించడమే కాకుండా వారికి బలమైన పౌష్టిక ఆహారం అందించాలని లక్ష్యంతో అంగన్వాడి కేంద్రాలకు పాలు గుడ్డు, చిక్కీలు ఇతర పౌష్టిక ఆహారాన్ని సరఫరా చేస్తుంది. అయితే ప్రభుత్వ ఆశయానికి గండి కొట్టి కొందరు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా అంగన్వాడి కేంద్రాలకు పౌష్టిక ఆహారాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి పౌష్టిక ఆహారము చిన్నారులకు ఇవ్వాల్సి ఉండగా 8, తేదీ అయినప్పటికీ కొన్ని అంగనవాడి కేంద్రాలకు గుడ్ల సరఫరా కాలేదు. ఎల్ల వత్తుల ,కోటకొండ, వీరవోలు, కొండమాయపల్లి, చిన్న కంబలూరు ,పెద్ద కంబలూరు, కే కొత్తూరు, వెలగలపల్లి, ఆర్ కొత్తూరు, ముత్తలూరు, తోపాటు మరికొన్ని అంగన్వాడి కేంద్రాలకు గుడ్లు సరఫరా చేయకపోవడంతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వసతి మాత్రమే కల్పిస్తున్నారు. గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా అంగన్వాడి కేంద్రాలకు నాసిరకం కోడి గుడ్డును కూడా సరఫరా చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అంగన్వాడి అధికారులు మాత్రం గుడ్లు సరఫరా చేయకపోయినా కాంట్రాక్టర్లపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీశైలం లింగాలగట్టు మత్స్యకారులను ఆదుకోండి.

### – శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 08:
గత నెలలో శ్రీశైలం డ్యాం దిగువ భాగమున ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం నందు విషపూరితమైన కెమికల్స్ వాడి జనరేటర్స్ క్లీన్ చేసినందుకు దాదాపు 75 నుండి 100 టన్నుల చేపలు చనిపోయాయి. సుమారు 350 మంది మత్స్యకారులు జీవనోపాధి కోల్పోవడం జరిగింది.. సమస్య గురించి మత్స్యకారులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దృష్టికి తీసుకొనిరావడం జరిగింది. గురువారం నాడు అసెంబ్లీలో సీఎం వైయస్ జగన్ ని కలిసి శ్రీశైలం లింగాలగట్టు మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వివరించారు. సీఎం వైయస్ జగన్ సానుకూలంగా స్పందించారు.అధికారులతో నివేదిక తెప్పించుకొని మత్స్యకారులకు సహాయం అందిస్తామనీ సీఎం వైయస్ జగన్ హామీ ఇవ్వడం జరిగింది.

# టిడిపి బిజెపితో పొత్తు పెట్టుకుంటే ముస్లిం మైనార్టీ ఓట్లు గల్లంతే.

### - ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. ఎస్ఎండి యూనుస్ తెలిపారు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభలలో ప్రత్యేక హెూదా ఇవ్వనందుకు బిజెపి నుండి బయటికి వచ్చాను అని చెపుతున్నారు. మోడీ ప్రభుత్వం ప్రత్యేక హెూదా ఇవ్వము ప్యాకేజిస్తావంటే అంగీకరించారు వామపచ్చ పార్టీలు పార్లమెంట్లో ప్రత్యేక హెూదా పైన చర్చకు పెట్టినప్పుడు చంద్రబాబు నాయుడు మేము ప్రత్యేక హెూదా ఇస్తామంటే ప్యాకేజీ కోరినారు అని తెలిపారు. అప్పుడు చంద్రబాబు నాయుడు కోడలు మగ పిల్లవాడు కంటే వద్దంటానా అని తెలిపారు చంద్రబాబు నాయుడు బహిరంగ సభలలో అబద్ధపు ప్రచారం చేస్తున్నాడని ఆరోపిస్తున్నాను. ఎందుకంటే అధికారంలో ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం బాధ్యత అని చెప్తే లేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుంది నేను అక్కడనే రాత్రిపూట నిద్రపోయి పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తానని చెప్పారు. ఆనాడు సిపిఎం సిపిఐ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యేలు పోలవరం ప్రాజెక్టు వద్ద నిద్రపోవడం కాదు అందుకు కేంద్రం నుండి పోరాడి నిధులు సాధించాలని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టుల నిర్మాణానికి పూర్తి చేయుటకు నిధులు కేంద్రం నుండి సాధించాలని విభజన చట్టంలోని అంశాలను అమలు చేయుటకు కేంద్రంలో పోరాడాలని తెలియజేస్తే నిరాకరించారు. ఆనాడు సిపిఎం సిపిఐ ఇతర వ్యతిరేకించడం లేదు కానీ మీరు చేసిన పనేమిటి మీరేం నేడు అక్కడ సీటు రాకపోవడం లేదా వ్యతిరేకం కావడం వల్ల మీ పార్టీలో వస్తుంటే



వారందరినీ చేర్పించుకుంటున్నారు. అంటే కార్యకర్తలు ఆనాడు మీకోసం కృషి చేసిన వాళ్లు నష్టపోయినట్లే కదా ఇది అందరూ గమనిస్తున్నారు

# నంద్యాల కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యార్థి బరిలో గోళ్ల రాజేష్.

### –దేవాలయంలో అప్లికేషన్ కు పూజలు.



నంద్యాల ఫిబ్రవరి 08:
నంద్యాల కాంగ్రెస్ అసెంబ్లీ బరిలో గోళ్ల రాజేష్ నిలుస్తున్నారు.కాంగ్రెస్ అధిష్టానానికి వివరాలతో కూడిన అప్లికేషన్ ను శ్రీ కోదండ రామాలయం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దల పిలుపు మేరకు వివరాలతో కూడిన సమాచార పత్రాన్ని ముందుగా దేవుడి సన్నిధిలో పూజలు చేసి అధిష్టానానికి పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.రాజకీయాల్లో కుల,మతాలకు అతీతంగా సేవలు చేయడమే లక్ష్యంగా భావిస్తున్నానని అన్నారు.నంద్యాల, గొస్పాడు ప్రాంతాల్లో పరిచయాలు అధికంగా ఉన్నాయన్నారు.అధిష్టానం ఆదేశాల మేరకు త్వరలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటనలు చేస్తానని అన్నారు.ప్రస్తుతం కర్ణాటక,తెలంగాణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుందని అన్నారు.అధిష్టానం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరుస్తోంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కంచె, షెడ్డు, పచ్చబట్ట ఇదే మా స్కూల్ అంటున్న

# బృందావనం ఇంగ్లీష్ ప్రైవేట్ స్కూల్

-రేకుల షెడ్డులో నా ఇష్టం మారాజ్యం అంటున్న యాజమాన్యం .
-పాఠశాల గుర్తింపు వెంటనే రద్దు చేయాలి.
-మండల విద్యాశాఖ అధికారి , జిల్లా విద్యాశాఖ అధికారి వారు వెంటనే చర్యలు తీసుకోవాలి.
-భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్.






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:
వెలుగోడు మండల కేంద్రంలో ఉన్నటువంటి బృందావనం ఇంగ్లీష్ ప్రైవేట్ యూపీ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి కి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా అధ్యక్షుడు డక్కా కుమార్ ఆధారాలతో కూడినటువంటి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా వెలుగోడు మండల కేంద్రంలో ఉన్నటువంటి బృందావనం ఇంగ్లీష్ ప్రైవేట్ యూపీ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఉన్నటువంటి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం లో పూర్తిగా విఫలం చెందారు అని వారన్నారు . ముఖ్యంగా రేకుల షెడ్డులో విద్యాసంస్థ నడప రాదని ఉన్న కూడా బృందావనం ప్రైవేట్ స్కూల్ కంచె రేగుల షెడ్డు పచ్చని గుడ్డ తో తరగతి గదిలో ఏర్పాటు చేసి విద్యా సంస్థ నడుపుతున్నారు . ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తూన్నారు . అదేవిధంగా పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, పాఠశాల దుస్తులు అమ్ముతున్నారు. క్వాలిఫై టీచర్స్ లేకుండా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు . అదేవిధంగా ఎలాంటి ఫైర్ సర్టిఫికెట్, మున్సిపల్ సానిటరీ సర్టిఫికెట్, గ్రౌండ్ , నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, క్వాలిఫైడ్ టీచర్స్ లేకుండా అదేవిధంగా పాఠశాల వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ మరియు డ్రైవర్ లైసెన్స్ లేకుండా పాఠశాల నడుపుతున్నారు. అదేవిధంగా ముఖ్యంగా రేకుల షెడ్డులో విద్యాసంస్థ నడప రాదని ఉన్న కూడా బృందావనం ప్రైవేట్ స్కూల్ కంచె రేగుల షెడ్డు పచ్చని గుడ్డ తో తరగతి గదిలో ఏర్పాటు చేసి విద్యా సంస్థ నడుపుతున్నారు . ఎండాకాలం ఎండకి విద్యార్థి తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు . ప్రభుత్వ నిబంధనలను తుంగ్గాలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం . బృందావనం ప్రవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రవేట్ పాఠశాల పైన వెంటనే చర్యలు తీసుకోని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని అని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల పెద్దయెత్తున డిఇఓ ఆఫీస్ ఎదుట ఉద్యమిస్తామని అని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కిరణ్ , నాయకులు రాజు పాల్గొన్నారు.



# షాదీ ఖానా నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి.

### -ప్రభుత్వాలు మారిన అభివృద్ధికి నోచుకుని ఉర్దూఘర్ షాదీ ఖానా .



ఆంధ్ర ప్రగతి మహానంది, ఫిబ్రవరి 08:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఉర్దూఘర్ షాదీ ఖానా నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని ఎస్డిపిఐ పార్టీ స్టేట్ ట్రెజరరీ సయ్యద్ ఫజుల్లా డిమాండ్ చేశారు. గురువారం గాజులపల్లె గ్రామంలోని 2011 సంవత్సరంలో ఉర్దూఘర్,షాదీ ఖానా నిర్మాణ పనులకు రూ.10 లక్షల అంచనాతో, 2019లో రూ.25 లక్షల అంచనాతో శంకుస్థాపన చేసి పూర్తి చేయకుండా వదిలివేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారి అధికారంలోకి వచ్చిన, ముస్లిం మైనారిటీలకు ఎటువంటి న్యాయం జరగడం లేదని, గత 15 సంవత్సరాలుగా షాది ఖానా నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉండిపోయిందని, ఇప్పటికైనా ఆగిపోయిన షాది ఖానా నిర్మాణ పనులు ప్రారంభించి, ముస్లిం మైనారిటీలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, ఎస్ డి పి ఐ పార్టీ డిస్టిక్ కమిటీ మెంబర్ ఖాజా హుస్సేన్, రఫీ, ఫక్రుద్దీన్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే బుర్రా చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి ఫిబ్రవరి 8
వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కృష్ణ బాబును అమరావతి సెక్రెట్రెరియట్ లో గురువారం కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూధన్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు 50 పడకలు ఆసుపత్రి నుంచి 100పడకలు ఆసుపత్రి గా అప్గ్రేడ్ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ను కోరారు.వెంటనే స్పందించిన కమిషనర్ అప్గ్రేడ్ ఫైలును వెంటనే పరిశీలించి ప్రభుత్వ ఆసుపత్రిని 50 నుండి నూరు పడకలు ఆసుపత్రి గా పెంచేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య శాలలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.

# ఏపీ బడ్జెట్ మొత్తం అభూత కల్పనలే..!

## నంద్యాల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:
సరైన అంచనాలు లేకుండా బడ్జెట్ కేటాయించారని వాస్తవ ఖర్చుతో పోలిస్తే భారీ వ్యత్యాసం ఉందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ విమర్శించారు. ఈ సందర్భంగా తమ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ నిర్ణీత దిశలో ప్రణాళికా బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించే ప్రధాన సాధకం వారిక బడ్జెట్ అని,అంత ప్రాధాన్యత కలిగిన బడ్జెట్లను రూపొందించి అమలు పరచటం పట్ల ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరించాల్సినరాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం గత ఐదేళ్లుగా ఎంతో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చిందని.
ముఖ్యంగా మైనార్టీలకు బడ్జెట్ పేరుతో దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.బుగ్గన అంకెలతో గారడీ చేస్తున్నాడని విమర్శించారు13వేల కోట్ల రెవెన్యూ లోటును..రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేననిపన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవని వైసీపీ హయాంలో ఏపీలో అప్పులు రెట్టింపు అయ్యాయని ప్రస్తుతం ఏపీ అప్పు 11.58 లక్షల కోట్లని 2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు పెరిగిందని,జగన్ ఆంధ్రప్రదేశ్ ను అప్పులాధ్రప్రదేశ్ గా మార్చారని వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఓ స్కామ్ గా మారిందన్నారు.వైసీపీ హయాంలో ధరల పెంపు.. పన్నుల భారం రిజిస్ట్రేషన్ ఛార్జీలు మోత విద్యుత్ ఛార్జీల వద్దన ఎక్కడా రాజీపడకుండా ప్రజలపై భారం వేస్తూ వస్తున్నారని,విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ. వెయ్యి కోట్ల అవినీతి జరిగిందని నాడు నేడు పేరుతో స్కూల్స్ కు రంగులు వేసి రూ. 3 వేల కోట్ల అవినీతి చేశారని జగన్ అన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధించారని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి విషయంలో ప్రతి రంగాన్ని జగన్ నట్టేట ముంచాడని పేర్కొన్నారు.జగన్ సమయం దగ్గర పడిందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రతి ఒక్కరికి అందేలా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు న్యాయవాదులు.ఎస్సై. ఖలీల్.ప్రసాద్ రెడ్డి. కామిని మలికార్జున.మధు సుదన్ రెడ్డి. మిద్దె హుస్సేనీ.ఈశ్వర్. తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేసే వారికి ఓటు వేయండి.

**-ఓట్ ఫర్ సీబిఎన్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టీడీపీ ఇంచార్జ్ మాజీమంత్రి భూమా అఖిల ప్రియ.**

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఫిబ్రవరి 08:
ఆళ్లగడ్డ నియోజక వర్గంలో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతతో ఏర్పాటు చేసినటువంటి ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టీడీపీ ఇంచార్జ్ భూమా అఖిలప్రియ అధికార పార్టీపై నిప్పులు చెరిగారు. మీ ఓటు విధ్వంసానికి కాదు అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న జగన్ మోహన్ రెడ్డి ఇంతవరకు ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. డిగ్రీ చదివిన విద్యార్థులను వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి వారికి 5000 ల జీతంతో బియ్యం బస్తాలు మోపిస్తూ ఊడిగం చేపించు కంటున్నారని ఆమె అన్నారు. మేము అధికారంలోకి వస్తే ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని యువతకు ఆళ్లగడ్డ చుట్టుపక్కల పరిధిలోనే ప్రతీ ఏడాది 5000ల ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.
భూమా విఖ్యాత్ మాట్లాడుతూ ఒక కోట కట్టాలన్నా అది యువతకి సాధ్యం అని అన్నారు. అందుకే అవినీతి పునాదిపై నిర్మించిన వైసీపీ కోటను బద్దలు కొట్టి అభివృద్ధి కోసం పాటుపడే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి యువత తమ ఓటు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## టీచర్ల రిటైర్మెంట్ పై రాష్ట్ర ప్రభుత్వం

# 'పీఠముడి'..!

ఆంధ్ర ప్రగతి అమరావతి, ఫిబ్రవరి 08: ఉపాధ్యాయుల పదవీ విరమణ విషయంలో జగన్ ప్రభుత్వం కొత్త ఎత్తు వేస్తోంది. సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా రిటైర్మెంట్ సమయాన్ని మార్చే ఆలోచన చేస్తోంది. తద్వారా వారిని ఎన్నికలకు ముందు మచ్చిక చేసుకోవడం ఒక ఎత్తయితే, రిటైర్మెంట్ ప్రయోజనాలను సకాలంలో అందించకుండా జాప్యం చేసే మరో ఎత్తుగడ ఈ వ్యూహం వెనుక దాగి ఉండడం గమనార్హం. వాస్తవానికి ఉపాధ్యాయులైనా, ఉద్యోగులైనా రిటైర్మెంట్ అనేది వారి పుట్టిన తేదీ ఆధారంగా ఉంటుంది.
గత ప్రభుత్వంలో 58 ఏళ్ల రిటైర్మెంట్ వయసును 60 ఏళ్లు చేస్తే, వైసీపీ ప్రభుత్వం దానిని 62 ఏళ్లకు పెంచింది. అయితే రిటైర్మెంట్ వయసు ఏదైనా పుట్టిన తేదీ ఆధారంగా నిర్దేశిత సమయం చేరుకున్నప్పుడు ఆ నెలలోనే రిటైర్ అవుతారు. కానీ, వైసీపీ ప్రభుత్వం టీచర్లు రిటైర్ అయినా విద్యా సంవత్సరం ముగిసే వరకు కొనసాగించాలని ప్రతిపాదించింది. ఏటా పాఠశాలలకు విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభమై, ఏప్రిల్‌లో ముగుస్తుంది.
ఈ మధ్య కాలంలో ఎవరైనా టీచర్ రిటైర్ అయితే, వారిని ఆ విద్యా సంవత్సరం ముగిసే వరకు కొనసాగాలించాలనేది ప్రభుత్వ ఆలోచన. అంటే జూన్ నుంచి మార్చి మధ్యలో ఏ నెలలో రిటైర్ అయినా ఏప్రిల్ వరకు వారు కొనసాగనున్నారు. దీనివల్ల విద్యార్థులకు టీచర్ల కొరత ఉండదని ప్రభుత్వం చెబుతోంది. కానీ, గతంలో ఎప్పుడూ ఇలాంటి విధానం ఎక్కడా అమలుచేయలేదు.
సాధారణంగా విద్యా సంవత్సరం మధ్యలోనూ టీచర్లను బదిలీ చేస్తుంటారు. అప్పుడు కూడా విద్యార్థులకు ఇబ్బంది ఏర్పడుతుంది. అలాగే, ఒక టీచర్ రిటైర్ అయితే ఆ స్థానంలో కొత్తవారు పాఠాలు చెబుతారు. ఈ ప్రభుత్వంలోనూ ఇదే విధానం ఉంది. ఇప్పుడు కొత్తగా విద్యార్థుల ఇబ్బంది గుర్తుకొచ్చింది. ఇకపై ఒక్క టీచర్ ఖాళీ కూడా ఉండకూడదనే లక్ష్యంతో ఇలా ఆలోచన చేసినట్లు చెబుతోంది. కానీ, గత నాలుగున్నరేళ్లుగా వేల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టించుకోలేదు. 10 వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉంటే భర్తీ చేయకుండా వదిలేసింది.
ఇంతకాలం టీచర్ల కొరత ఉన్నా పట్టించుకోకుండా, ఇప్పుడు రిటైర్మెంట్ విధానాన్నే మార్చాలని చూస్తోంది. ఎన్నికలకు ముందు టీచర్లను ఆకర్షించడానికి రాజకీయ కోణంలో ఈ ఆలోచన చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనివల్ల నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది. అంతేకాదు, ఎప్పటి ఖాళీలు అప్పుడు భర్తీ చేయడంలో ఈ విధానం అడ్డంకిగా మారుతుంది. ఇప్పటికే రిటైర్ అయిన వారికి సకాలంలో పదవీ విరమణ ప్రయోజనాలు అందడం లేదని ఉద్యోగ, ఉపాధ్యాయులు గగ్గోలు పెడుతుంటే మళ్లీ ఈ కొత్త విధానాలు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కొత్త ఆలోచనతో ప్రయోజనాలను ఇంకా ఆలస్యం చేసే అవకాశం ప్రభుత్వానికి లభిస్తుంది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే ఎవరైనా టీచర్ జూలైలో రిటైర్ అయినా వారికి ఆ తర్వాత ఏడాది ఏప్రిల్ వరకు ప్రయోజనాలు అందవు.

# మద్యపాన నిషేధం అనిమళ్ళీ మోసం చేయడానికి సిద్ధమా జగన్

## - వైయస్ షర్మిల



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 08:
ఏపీ సీఎం వైఎస్ జగన్ అన్న పెద్ద పెద్ద కోటలు కట్టుకున్నారని, ఎప్పుడూ ప్రజల మధ్యకు రారు, కానీ ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని సిద్ధం అంటూ బయటకు వచ్చారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేశారు.
బాపట్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో పాల్గొన్న షర్మిల సోదరుడు, ఏపీ సీఎం జగన్ పై విమర్శలు గుప్పించారు. మీరు దేనికి సిద్ధం జగన్ సార్..? మళ్ళీ 8 లక్షల కోట్లు అప్పు చేయడానికి సిద్ధమా ? లేకపోతే రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి.. బీజేపీతో అక్రమ పొత్తు పెట్టుకోవడానికి సిద్ధమా ? ప్రత్యేక హొదా ను మళ్ళీ బీజేపీ దగ్గర తాకట్టు పెట్టడానికి సిద్ధమా అని నిలదీశారు.
ప్రత్యేక హొదాపై చేతులెత్తేసిన జగన్
పూర్తి మద్యపాన నిషేధం అని మోసం చేయడానికి సిద్ధమా, 25 లక్షల ఇండ్లు కడతామని మోసం చేయడానికి సిద్ధమా.. లేక రాష్ట్రంలో లిక్కర్, మైనింగ్ మాఫియాకు సిద్ధమా అంటూ జగన్ పై మండిపడ్డారు. ఒకవేళ వీటికి మీరు సిద్ధమైతే... ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపడానికి సిద్ధం అంటూ అన్న జగన్ పై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల సెటైర్లు వేశారు. ప్రత్యేక హొదా పై ఏపీ సీఎం జగన్ చేతులు ఎత్తేశారని, బీజేపీ కి పూర్తి మెజారిటీ వస్తుందని, ఏమీ చేయలేమని అంటున్నారని గుర్తు చేశారు. రాష్ట్రానికి రాజధాని లేదని, పోలవరం ఇవ్వలేదని.. ఎందుకు ఇన్నాళ్లు కేంద్ర ప్రభుత్వాన్ని అడగలేదని సోదరుడు జగన్ను వైఎస్ షర్మిల ప్రశ్నించారు.
పోలవరం వచ్చేంత వరకు, హొదా సాధించే వరకు కొట్లడుతా అన్నారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలో వస్తే ఏపీకి ప్రత్యేక హొదా రాదని అభిప్రాయపడ్డారు. చంద్రబాబుకు ఓటు వేసినా, జగన్ కు ఓటు వేసినా అది బీజేపీ ఖాతాలోకే వెళ్తుందని ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో ఒక్క సీటు గెలవక పోయినా బీజేపీ రాజ్యమేలుతుందంటూ మండిపడ్డారు. హొదా రావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం, అధికారంలో వచ్చిన మొదటి రోజే హొదా పై సంతకం పెడతా అని రాహుల్ హామీ ఇచ్చారని షర్మిల గుర్తుచేశారు. రాజధాని రావాలంటే, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే కాంగ్రెస్ రావాలని షర్మిల వ్యాఖ్యానించారు.
వచ్చే దారిలో బాపట్ల ఎలా ఉందని ఓ అన్నని అడిగితే... వైఎస్సార్ హయాంలో 14 వందల కోట్లతో చేసిన అభివృద్ధి తప్పా, మరేం లేదన్నారు. చంద్రబాబు, జగన్ కూడా చేసిందేమీ లేదన్నారు. రోడ్లు వేయలేదని, కనీసం తాగునీరు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందని ఆ వ్యక్తి చెప్పినట్లు షర్మిల తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీలు ఇసుక మాఫియా మీద ప్రేమ తప్పా మరొకటి లేదన్నారు.
వైఎస్సార్ ఆశయాలను మరిచారంటూ షర్మిల మండిపాటు
వైఎస్సార్ గుర్తుతో గెలిచారు. కానీ గెలిచాక వైఎస్సార్ ఆశయాలను మరిచారని వైసీపీ నేతలపై మండిపడ్డారు. కనీసం వైఎస్సార్ విగ్రహాన్ని కూడా పెట్టనివ్వడం లేదని కొన్నిచోట్ల నేతలు వాపోతున్నారని షర్మిల ప్రస్తావించారు. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం ఒక పండుగ, రైతే రాజు అని.. సబ్సిడీ పథకాలతో రైతును ఆదుకున్నాడని పేర్కొన్నారు. ఇప్పుడున్న జగన్ అన్న ప్రభుత్వం.. కనీసం పంట నష్ట పరిహారం కూడా ఇవ్వలేని దిక్కుమాలిన ప్రభుత్వమంటూ నిప్పులు చెరిగారు. రైతుకు పరిహారం లేదు.. కనీసం భీమా కూడా లేదు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ కూడా లేదు, మరోవైపు జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు.
'ప్రత్యేక హొదా రాలేదు కానీ ప్రత్యేక హొదా పేరుతో మందు బాటిల్ వచ్చింది. యదేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఆన్ లైన్ సేల్స్ లేవు...అంతా క్యాష్ పేమెంట్ అంట. రాష్ట్రానికి వచ్చే ఆదాయం దొచేస్తున్నారు. ఈ 10 ఏళ్లలో ఆంధ్ర రాష్ట్రం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. మనకు ప్రత్యేక హొదా వచ్చి ఉంటే... రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. ఈ 10 ఏళ్లలో పార్టీలు కనీసం ఒక్క ఉద్యమం చేసింది లేదు. హొదా వచ్చి ఉంటే పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చేవి. మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చేవి. బీజేపీ తిరుపతి సభలో 10 ఏళ్లు హొదా ఇస్తామని హామీ ఇచ్చినా మాట తప్పింది. చంద్రబాబు 15 ఏళ్లు అడిగారు. జగనన్న ఎంపీలు గెలిస్తే హొదా ఎందుకు రాదో చూద్దామన్నారు. ఇద్దరూ అధికారం అనుభవించారు తప్పా, రాష్ట్ర ప్రయోజనాల కోసం చేసిందేమీ లేదు. 8 లక్షల కోట్లు అప్పులు తెచ్చినా.. రోడ్లు వేయడానికి డబ్బు లేదు. రాజధాని కట్టడానికి డబ్బులు లేవని' షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు.

# టిడిపి వైసిపితో సీక్రెట్ గేమ్ ఆడుతోన్న బిజెపి..!!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 08:
ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు రోజురోజుకూ హీట్ పెంచేస్తున్నాయి. రాష్ట్రంలో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో తెలియని పరిస్థితి. అధికార వైసీపీ ప్రతిపక్షాల టీడీపీ, జనసేన, బీజేపీ అధినేతల నిర్ణయాలతో శరవేగంగా పరిస్థితులు మారిపోతున్నాయి.టీడీపీ-జనసేన పొత్తుగా 2024 ఎన్నికల్లో పోటీ చేస్తుండగా.. ఇప్పుడు బీజేపీ కూడా దాదాపు జత కట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఢిల్లీ వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు బీజేపీ పెద్దలు అమిత్ షా, జేపీ నడ్డాలతో సమావేశమై పొత్తులపై లోతుగా చర్చించారు. ఈ చర్చలు సఫలం కాగా.. ఇక పొత్తులో భాగంగా ఎన్ని సీట్లు కేటాయించాలి..? ఏయే సీట్లు ఇవ్వాలి..? అనేది క్లియర్ అవ్వగానే అధికారిక ప్రకటన ఉంటుందని టీడీపీ, బీజేపీ శ్రేణులు చెబుతున్నాయి.
ఢిల్లీ పర్యటన ముగించుకుని చంద్రబాబు ఇటు హైదరాబాద్‌కు రాగానే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. గురువారం సాయంత్రం గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో సీఎం ఢిల్లీ పయనం కానున్నారు. హస్తిన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో జగన్ సమావేశం అవుతారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రాష్ట్రాభివృద్ధిపై మోదీతో చర్చలు జరుపుతారని వైసీపీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే.. రాజకీయ పరమైన అంశాలే ప్రధానంగా చర్చించే అవకాశముందని వార్తలు గుప్పుమంటున్నాయి. చంద్రబాబు ఢిల్లీ నుంచి వచ్చిన వెంటనే జగన్ వెళ్తుండటంతో గల్లీ నుంచి ఢిల్లీ వరకూ పెద్ద చర్చే జరుగుతోంది. మొత్తానికి జగన్ ఢిల్లీ పర్యటన రాజకీయాలను వేడి పుట్టిస్తున్నాయి. సీఎం హస్తిన పర్యటన సంగతేమో కానీ.. దీనిపై వైసీపీ వర్సెస్ టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సోషల్ మీడియా వేదికగా పెద్ద రచ్చే జరుగుతోంది.

# వృత్తి విద్యా కోర్సులే భవిష్యత్తు ఉపాధి సోపానాలు

ముప్పాళ్ల
ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష నిర్వహిస్తున్న వృత్తివిద్య కోర్సుల్లో భాగంగా విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ లెర్నెట్ స్కిల్స్ వారి సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదల నుండి సుమారు 100 మంది విద్యార్థులు, వారు పొందుతున్న వృత్తి విద్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి లోని ఫణిదం వీవింగ్ హ్యాండ్లూమ్ సొసైటీ ను రెండు విడతలుగా సందర్శించిరి. సందర్శనలో భాగంగా టెక్స్టైల్స్ మరియు టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు వీవింగ్, డయింగ్ మరియు వార్పింగ్ మిషనరీస్ వాటి పనితీరు, వస్త్రం తయారు చేయుటలో గల వివిధ ప్రక్రియలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకొనిరి.సొసైటీ ప్రెసిడెంట్ అయిన కె ఎస్ దుర్గారావు మరియు నిపుణులు యంత్రముల పనితీరు మరియు వస్త్రము తయారీలోని వివిధ రకాల డిజైన్లు ఎలా తయారు చేస్తున్నారో విద్యార్థులకు సవివరంగా వివరించిరి. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పి.పెరుమాళ్ళు, జీ.కృష్ణ, ఏ మంగయ్య, ఏ.భాగేశ్వరి,యు. సత్యవతి మరియు వృత్తి విద్యా శిక్షకులు వి.రామాంజనేయులు మరియు కే.డి. ఎల్. ప్రసాద్ పాల్గొనిరి.
మొత్తం కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ ఆధ్వర్యంలో జరిగినది.